# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 233 (కాంప్లిమెంటరీ కాపీ) 12-5 - 2024 పేజీలు : 14

Digital Edition








# ఎన్నికల సిబ్బందికి మెనూలో వ్యత్యాసం

**- తెలంగాణాలో టామాటా పప్పు.. కోడిగుడ్డు కూర.. ఏపీలో విందు భోజనం**

-హైదరాబాద్:

ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు, సిబ్బందికి సమతుల ఆహారం అందించాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఒక రోజు ముందుగానే పోలింగ్ కేంద్రాలకు చేరుకునే ఎన్నికల సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కానీ తెలంగాణాలో పోలింగ్ సిబ్బందికి టామాటా పప్పు.. కోడిగుడ్డు కూర అందజేస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లోని పోలింగ్ సిబ్బందికి మాత్రం విందు భోజనమే అందజేయనున్నారు. తెలంగాణాలో ఈ నెల 12న ఆదివారం ఎన్నికల సామగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బందికి సాయంత్రం 4 గంటలకు సమోసా, మజ్జిగ, 5 గంటలకు మజ్జిగ లేదా నిమ్మరసం అందించనున్నారు. రాత్రి 7 నుంచి 8 గంటల మధ్యలో భోజనం (అన్నం, కూర, చపాతీ, టమాటా పప్పు, పెరుగు, చట్నీ) అందిస్తారు. పోలింగ్ రోజు 13న ఉదయం 6 గంటలకు టీ, రెండు అరటి పండ్లు, 8 నుంచి 9 గంటల మధ్య క్యారెట్, టమాటాతో కూడిన ఉప్మా, పల్లీల చట్నీ, 11, 12 గంటల సమయంలో మజ్జిగ పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు భోజనం (కోడిగుడ్డు కూర, ఓ కూరగాయ, చట్నీ, సాంబారు, పెరుగు) అందిస్తారు. వివరాలు 2లో




# పోలింగ్‌కు సర్వం సిద్ధం

-నేటి సాయంత్రానికి పోలింగ్ స్టేషన్లకు చేరుకోనున్న సిబ్బంది

- 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు పోలింగ్

- ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్

- పోలింగ్ స్టేషన్లకు 100 మీటర్ల దూరంలో నిషేధాజ్ఞలు

- ఇతర ప్రాంతాలవారు వెంటనే ఖాళీ చేసి వెళ్లి పోవాలి

- 13న సెలవివ్వని కంపెనీలు, సంస్థలపై చర్యలు

-ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

- సమస్యాత్మక ప్రాంతాల్లో మూడంచెల భద్రత

- హైదరాబాద్:

" పోలింగ్‌కు సర్వం సిద్దమైంది. నేటి సాయంత్రానికి ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటారు. సమ్యస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన 13 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు, మిగతా 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది.

వివరాలు 2లో



# నిఘా నీడలో రాష్ట్రం

**- అసాంఘీక శక్తులపై డేగ కన్ను**

**- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్**

**- మూడంచెల భద్రత**

**- సర్వత్రా 'అలర్ట్'**

-హైదరాబాద్

సాధారణ ఎన్నికలకు రాష్ట్రం సిద్ధమైంది. కేంద్ర ఎన్నికల సంఘం అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసింది. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా పోలీస్, ఇంటెలిజెన్స్ విభాగాలు రాష్ట్రాన్ని అదుపులోకి తీసుకున్నాయి. ఎక్కడికక్కడ నిఘా పెట్టాయి. డేగ కన్ను వేశాయి. 18వ లోక్‌సభ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషిచేస్తున్నాయి. 17 లోక్‌సభ స్థానాలకుగాను 525 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు సాధారణ వ్యక్తులూ బరిలో ఉన్నారు. రాష్ట్రమంతా 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. నలుగురి కంటే ఎక్కువ మంది గుంపుగా తిరగకూడదని పోలీస్ శాఖ ఆదేశించింది. నగర పోలీస్ చట్టం ప్రకారం హైదరాబాద్‌లో ప్రత్యేక నిబంధనలు అమలుకానున్నాయి. రాష్ట్రంలో 160 కేంద్ర పారామిలిటరీ బలగాలు, 75 వేల మంది పోలీస్, అబ్కారీ యంత్రాంగాన్ని ఎన్నికల కోసం వినియోగిస్తున్నారు. వివరాలు 2లో

## ఎన్నికల సిబ్బందికి మెనూలో వ్యత్యాసం

### తెలంగాణాలో టామాటా పప్పు.. కోడిగుడ్డు కూర.. ఏపీలో విందు భోజనం

–హైదరాబాద్

ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు, సిబ్బందికి సమతుల ఆహారం అందించాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఒక రోజు ముందుగానే పోలింగ్ కేంద్రాలకు చేరుకునే ఎన్నికల సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కానీ తెలంగాణాలో పోలింగ్ సిబ్బందికి టామాటా పప్పు.. కోడిగుడ్డు కూర అందజేస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లోని పోలింగ్ సిబ్బందికి మాత్రం విందు భోజనమే అందజేయనున్నారు. తెలంగాణాలో ఈ నెల 12న ఆదివారం ఎన్నికల సామగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బందికి సాయంత్రం 4 గంటలకు సమోసా, మజ్జిగ, 5 గంటలకు మజ్జిగ లేదా నిమ్మరసం అందించనున్నారు. రాత్రి 7 నుంచి 8 గంటల మధ్యలో భోజనం (అన్నం, కూర, చపాతీ, టమాటా పప్పు, పెరుగు, చట్నీ) అందిస్తారు. పోలింగ్ రోజు 13న ఉదయం 6 గంటలకు టీ, రెండు అరటి పండ్లు, 8 నుంచి 9 గంటల మధ్య క్యారెట్, టమాటాతో కూడిన ఉప్మా, పల్లీల చట్నీ, 11, 12 గంటల సమయంలో మజ్జిగ పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు భోజనం (కోడిగుడ్డు కూర, ఓ కూరగాయ, చట్నీ, సాంబారు, పెరుగు) అందిస్తారు.

మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల ప్రాంతంలో మజ్జిగ లేదా నిమ్మరసం అందజేస్తారు. సాయంత్రం 5.30 గంటలకు టీ, బిస్కెట్లు అందిస్తారు. ఈ ప్రక్రియ గ్రామాల్లో పంచాయతీ అధికారులు, పురపాలికల్లో ప్రత్యేకంగా నియామకమైన వారు పర్యవేక్షించేలా కార్యాచరణ రూపొందించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఫ్యాన్లు, అవసరమైతే కూలర్లు ఏర్పాటు చేయనున్నారు.

ఏపీలో పోలింగ్ సిబ్బందికి విందు భోజనం

ఆంధ్రప్రదేశ్‌లో ఒక రోజు ముందు ఆదివారం సాయంత్రం తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి పోలింగ్ సిబ్బంది చేరుకోగానే వారికి బొండాలు, గారెలు అల్పాహారం, మజ్జిగ లేదా టీ ఇవ్వనున్నారు. రాత్రి 7.30 గంటలకు చపాతి లేదా రోటీ, అన్నం, ఆకుకూర పప్పు, పచ్చడి, ఆలూ టమాట కూర, రసం, పెరుగు, వడియాలు, అరటిపండుతో భోజనం పెట్టనున్నారు. పోలింగ్ రోజు 13వ తేదీ ఉదయం 4.30 గంటలకు టీ, 5 గంటలకు వేడి ఇడ్లి, గారె, రెండురకాల చెట్నీలతో అందించనున్నారు. 9 గంటలకు ఫ్రూట్స్, మజ్జిగ లేదా కొబ్బరినీరు, 11 గంటలకు కేకు, టీ, మధ్యాహ్నం 12.30 గంటలకు వెజిటబుల్ బిర్యానీ, పెరుగన్నం, నిమ్మకాయ పచ్చడి, 3 గంటలకు ఉస్మానియా బిస్కెట్లు, టీ లేదా ఫ్రూట్‌సలాడ్, సాయంత్రం 6 గంటలకు బొండా, గారె, చెట్నీ, టీ, మజ్జిగ ఇస్తారు. ఇవన్నీ స్థానికంగా తయారు చేయించి, వేడివేడి ఆహారపదార్థాలను ఫ్రెష్‌గా వడ్డించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఒక్కో పోలింగ్ కేంద్రానికి 15 మంది సిబ్బంది చొప్పున మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని ఆదేశించారు.

## నిఘా నీడలో రాష్ట్రం

- అసాంఘీక శక్తులపై డేగ కన్ను
- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్
- మూడంచెల భద్రత
- సర్వత్రా 'అలర్ట్'

–హైదరాబాద్

సాధారణ ఎన్నికలకు రాష్ట్రం సిద్ధమైంది. కేంద్ర ఎన్నికల సంఘం అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసింది. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా పోలీస్, ఇంటెలిజెన్స్ విభాగాలు రాష్ట్రాన్ని అదుపులోకి తీసుకున్నాయి. ఎక్కడిక్కడ నిఘా పెట్టాయి. డేగ కన్ను వేశాయి. 18వ లోక్‌సభ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషిచేస్తున్నాయి. 17 లోక్‌సభ స్థానాలకుగాను 525 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు సాధారణ వ్యక్తులూ బరిలో ఉన్నారు. రాష్ట్రమంతా 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. నలుగురి కంటే ఎక్కువ మంది గుంపుగా తిరగకూడదని పోలీస్ శాఖ ఆదేశించింది. నగర పోలీస్ చట్టం ప్రకారం హైదరాబాద్‌లో ప్రత్యేక నిబంధనలు అమలుకానున్నాయి. రాష్ట్రంలో 160 కేంద్ర పారామిలిటరీ బలగాలు, 75 వేల మంది పోలీస్, అబ్కారీ యంత్రాంగాన్ని ఎన్నికల కోసం వినియోగిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత అక్రమంగా తరలిస్తున్న రూ.320 కోట్లను సీజ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 సమస్యాత్మక సెగ్మెంట్లలో భారీ నిఘా ఏర్పాటు చేశారు. స్థానిక పోలీసులతోపాటు కేంద్ర బలగాలు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.

ఇప్పటికే గ్రామాలు, మున్సిపాల్టీలు, మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలు పారామిలిటరీ దళాల పరిధిలోకి వెళ్లాయి. మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో, సమస్యాత్మక ప్రాంతాల్లో దళాలు కవాత్ చేస్తున్నాయి. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓటువేసేందుకు ముందుకు రావాలని పిలుపునిస్తున్నాయి. స్వేచ్ఛగా ఓటేయాలని భారత ఎన్నికల సంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకు 'మీ ఓటే మీ స్వరం..తప్పనిసరిగా మీ ఓటును వేయండి' అంటూ భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) పేర ఓటర్లకు షార్ట్ మెయిల్ సర్వీస్(ఎస్ఎంఎస్) మెస్సేజీలు వచ్చాయి. పోలీసులు, ఇంటెలిజెన్స్ విభాగం ఎన్నికల ప్రక్రియకు ఇబ్బంది కలగకుండా యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉంచాయి. అనుమానాస్పద వ్యక్తుల కార్యకలాపాలపై నిఘా పెట్టాయి. రౌడీషీటర్లను బైండోవర్ చేశాయి. ఆయుధాలను ఎక్కడిక్కడ స్థానిక పోలీస్‌స్టేషన్లల్లో డిపాజిట్ చేయాలని పోలీస్ శాఖ సంబంధీకులను ఆదేశించింది. హైదరాబాద్‌లోని పాతబస్తీలో భారీగా భద్రతా బలగాలను మోహరించారు. పెట్రోలింగ్ సైతం అధికం చేశారు. రాష్ట్రమంతా మద్యం దుకాణాలు బంద్ చేశారు. మావోయిస్టు కదలికలున్న ప్రాంతాల్లో కొండలు, గుట్టలను సైతం గాలిస్తున్నట్టు సమాచారం. ప్రధాన పార్టీల అభ్యర్థులకు షాడో పోలీస్ టీమ్‌లు తిరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ఘర్షణలు జరిగే అవకాశమున్న పోలింగ్ స్టేషన్లకు అదనపు భద్రతను ఏర్పాటు చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల(ఈవీఎం)లకు తగినంత సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. పోలింగ్ మెటీరియల్ సరఫరా చేసే కేంద్రా ల నుంచి పోలీసులు, భద్రతా సిబ్బందితో ఇతర పోలింగ్ పీవో. ఏపీవో,ఇతర సిబ్బంది వెళతారు.

## పోలింగ్‌కు సర్వం సిద్ధం

నేటి సాయంత్రానికి పోలింగ్ స్టేషన్లకు చేరుకోనున్న సిబ్బంది

- 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు పోలింగ్
- ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్
- పోలింగ్ స్టేషన్లకు 100 మీటర్ల దూరంలో నిషేధాజ్ఞలు
- ఇతర ప్రాంతాలవారు వెంటనే ఖాళీ చేసి వెళ్లి పోవాలి
- 13న సెలవివ్వని కంపెనీలు, సంస్థలపై చర్యలు

–ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

- సమస్యాత్మక ప్రాంతాల్లో మూడంచెల భద్రత
- హైదరాబాద్:

" పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. నేటి సాయంత్రానికి ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటారు. సమ్యస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన 13 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు, మిగతా 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. 160 కంపెనీల కేంద్రబలగాలు, 60 వేల మంది రాష్ట్ర పోలీసులు, 15 వేల మంది యూనిఫామ్ పోలీసులు విధులు నిర్వహిస్తారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసాం" అని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. శనివారం హైదరాబాద్ బీఆర్‌కే భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రచార గడువు ముగిసిన నేపథ్యంలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, బల్క్ ఎస్ఎంఎస్‌లకు అనుమతి లేదని తేల్చి చెప్పారు. పార్టీలు, అభ్యర్థులు నేడు, రేపు ప్రకటనలు ఇవ్వాలనుకుంటే ఈసీ అనుమతి తీసుకోవాలని సూచించారు. జూన్ 1న జరిగే చివరి దశ పోలింగ్ పూర్తయ్యే వరకు పత్రికలు, టీవీలు, సోషల్‌మీడియా, ఇతర ప్రచార సాధనాలు ఎగ్జిట్ పోల్స్ ప్రకటించరాదని చెప్పారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి రాష్ట్రంలో 144వ సెక్షన్ అమల్లోకి వచ్చిందనీ, నిబంధనలకు విరుద్ధంగా ప్రజలు గుమికూడరాదని హెచ్చరించారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలు వెంటనే ఖాళీ చేసి తమ తమ ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఈసీ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. మద్యం, డబ్బులు పంపిణి జరగకుండా సాధారణ పరిశీలకులు, పోలీస్ అబ్జర్వర్స్, వ్యయ పరిశీలకులు నిత్యం పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.

రాష్ట్రంలో మొత్తం 3,32,32,318 3 ఓటర్లు ఉన్నారనీ, అందులో 1,65,28,365 మంది పురుష ఓటర్లు, 1,67,01,192 మంది మహిళా ఓటర్లు, 18 నుంచి 20 సంవత్సరాల వయసున్న యువ ఓటర్లు 9,02,960 మంది ఉన్నారని వికాస్‌రాజ్ తెలిపారు. ఇప్పటి వరకు 96 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,809 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఒక్క ఈవీఎం మిషన్‌లో నోటాతో కలిపి 16 గుర్తులు మాత్రమే వస్తాయనీ, ఈ క్రమంలో ఏడు నియోజక వర్గాల్లో 3, తొమ్మిది నియోజకవర్గాల్లో రెండేసి చొప్పున ఈవీఎంలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆదిలాబాద్ లోక్‌సభ స్థానంలో 12 మంది బరిలో ఉన్నందున అక్కడ ఒక్క ఈవీఎం సరిపోతుందని తెలిపారు. ఈ సారి అభ్యర్థుల సంఖ్య భారీగా ఉండటంతో1.5 లక్షల ఈవీఎంలు ఉపయోగిస్తున్నామని వివరించారు. మూడు పోలింగ్ స్టేషన్లలో వరుసగా 10,12, 14 మంది ఓటర్లు, 25 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లు 11 ఉండగా, 50 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేసన్లు 23, 100 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లు 54 ఉన్నాయని తెలిపారు. మొత్తం 1లక్ష 88 వేల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, 21,680 హౌం ఓట్లు పోలయ్యాయని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్లలో ఈవీఎంలు మొరాయిస్తే ఈసీ నిబంధనల ప్రకారం సెక్టర్ ఆఫీసర్లు మారుస్తారని తెలిపారు. ఈవీఎంలు సరఫరా చేసిన ఈసీఐఎల్ కంపెనీ ఇంజినీర్లు అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఇద్దరేసి చొప్పున అందుబాటులో ఉంటారని వివరించారు. ఇప్పటి వరకు సీ విజిల్ ద్వారా 2,342, 1950 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా 1,511, ఎన్‌జీఎస్‌పీ పోర్టల్ ద్వారా 1,526 ఫిర్యాదుల వచ్చాయని తెలిపారు. పోలింగ్ పూర్తయ్యే వరకు వచ్చిన ఫిర్యాదులను గరిష్టంగా 100 నిమిషాల్లో పరిష్కరిస్తామని తెలిపారు.

రాష్ట్రంలో పోలింగ్ శాతం పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు వివరించారు. ఓటు హక్కు అవశ్యకతను తెలిపేందుకు కాలేజీలు, విద్యాసంస్థలు, సివిల్ సొసైటీలు, స్వచ్ఛందసంస్థలు, మీడియా తదితర మార్గాల సాయం తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ ఒకటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి లో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా రూ.320 కోట్ల విలువ చేసే నగదు, బంగారం, ఇతర ఆభరణాలు, డ్రగ్స్, నార్కొటిక్స్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించి 8.600 కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు.

## అడవుల జల్లెడ



అడవుల జల్లెడ%-% సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం

బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో భద్రతా చర్యలు

చర్ల

ఎన్నికల వేళ ఏజెన్సీ ప్రాంతం నివురుగప్పిన నిప్పులా మారింది. వరుస ఎన్‌కౌంటర్లతో దండకారణ్యాలు దద్దరిల్లుతున్నాయి. రోజూ ఏదో ఒక పక్క ఎదురు కాల్పులు జరుగుతూ ఉంటే అరణ్య గ్రామాల్లో ఆర్తనాదాలు చెప్పలేనివి. దీంతో సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేశారు. భద్రతా బలగాలు అడవిని జల్లెడ పడుతున్నాయి. సరిహద్దు ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో గంటగంటకూ పేలుతున్న తూటాలతో 'అంబుజమాని' అడవి దద్దరిల్లుతోంది. ఈ నేపథ్యంలో చర్ల పోలీసులు అప్రమత్తమై సీఐ ఏ.రాజు వర్మ నేతృత్వంలో భద్రత కట్టుదిట్టం చేశారు. ఎప్పటికప్పుడూ అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సరిహద్దు గ్రామాలైన పూసుగుప్ప, వద్దిపేట, ఉంచుపల్లి, కుర్నపల్లి బోధనల్లి, తిప్పాపురం చెన్నాపురం, గోరుకొండతో పాటు ఛత్తీస్‌గఢ్ గ్రామాలైన రాంపురం, నిమ్మలగూడెం, ఎర్రంపాడు, బట్టిగూడెం, బత్తెనపల్లి లో పోలీసు బలగాలు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. సమస్యాత్మకమైన గ్రామాల్లో బాంబు స్క్వాడ్‌లతో తనిఖీ చేస్తున్నారు. మరోవైపు భద్రాద్రి ఎస్పీ రోహిత్ చేసిన ప్రకటనతో కొంత మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయారు. అంతేకాకుండా ఆదివాసీ గ్రామాల్లో ఉన్న పటేల్‌లు, సర్పంచ్‌ల సహకారంతో మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న కమిటీ ఏరియా కమాండర్లను లొంగిపోయే విధంగా కృషి చేస్తున్నట్టు పోలీస్ శాఖ చెబుతోంది.

మండలంలో 36 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

పార్లమెంట్ ఎన్నికలకు చర్ల మండల వ్యాప్తంగా 36 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఇందులో 60 శాతం పోలింగ్ కేంద్రాలు మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఉండటంతో భద్రతా ఏర్పాట్లు చేయడంలో పోలీస్ అధికారులు నిమగమయ్యారు.

# సైలెన్స్

-మూగబోయిన ఎన్నికల మైకులు

-కోడ్ భాషలో ప్రలోభాలు షురూ%ా

- చివరి అస్త్రాల ప్రయోగంలో రాజకీయపార్టీలు

-అంతుపట్టని ఓటరు నాడి%ా

- రేపే పోలింగ్

పది రూపాయలు, 20 రూపాయల నోట్లే ఓటర్ల తాయిలాలకు కోడ్‌భాషగా నిలుస్తున్నాయి. హవాలా సొమ్ము లావాదేవీల్లో సగం చినిగిన నోటును చూపిస్తే, మిగిలిన సగం ముక్కతో పోల్చిచూసి, సెట్ చేసినట్టే%ా% రూ.10 నోటు ఇస్తే, చివరి మూడు అంకెలు చూసి క్వార్టర్ మద్యం, రూ.20 నోట్ ఇస్తే వెయ్యి రూపాయలు క్యాష్ చేతిలో పెడుతున్నారని సోషల్ మీడియా కోడై కూస్తోంది.

నవతెలంగాణ– హైదరాబాద్‌బ్యూరో

రాజకీయ రణగొణ ధ్వనులకు చెక్ పడింది. ఎన్నికల ప్రచారం పరిసమాప్తమైంది. ఇప్పటి వరకు నువ్వు అవినీతిపరుడివి అంటే%ా% నువ్వే అవినీతిపరుడివి అని తిట్టుకున్న నోళ్లు ఇప్పుడు విశ్రాంతి తీసుకుంటున్నాయి. వచ్చే 24 గంటల్లో ఓటర్లను సైలెంట్‌గా ఆకట్టుకొనేందుకు ప్రధాన రాజకీయపార్టీలు ఎక్కడికక్కడ లోకల్ మేనేజ్‌మెంట్ చేస్తున్నాయి. మద్యం షాపులు కూడా 48 గంటలు మూతపడటంతో శనివారం సాయంత్రానికే కాటన్ల కొద్ది 'మందు' పట్టణాలు, పల్లెలకు తరలిపోయింది. బూత్ లెవల్లో ఎవరి బలం ఎంత అనే లెక్కల్లో రాజకీయపార్టీల నేతలు తలమునకలై ఉన్నారు.

ప్రత్యర్థులు బలంగా ఉన్న చోట ఎక్కువ ఓట్లను ఎలా రాబట్టాలనే చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. అన్ని పార్టీలు పోల్ మేనేజ్‌మెంట్ పైనే ప్రధానంగా దృష్టిపెట్టాయి. ఇక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలు ఎన్నికల బందోబస్తులో భాగస్వామ్యం అవుతున్నాయి. ఓటర్ల ప్రలోభాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో ఎన్నికల సంఘం ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసింది. ఎలాంటి సమాచారం అందినా తక్షణం స్పందించేందుకు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ దళాలను సిద్ధం చేశారు. ఎన్నికల బరిలో నిలిచిన అన్ని పార్టీల అభ్యర్థుల వెంట ఎన్నికల సంఘం షాడో పార్టీలను ఏర్పాటు చేసింది. అభ్యర్థులు ఎక్కడికి వెళ్తే, వారిని వెంబడిస్తూ ఎన్నికల సూక్ష్మ పరిశీలకులతో కూడిన షాడో బృందాలు వెంటాడేలా ఈసీ ఏర్పాట్లు చేసింది. ఇన్ని రోజుల ఎన్నికల ప్రచారం ఒక ఎత్తు అయితే, చివరి రోజు ప్రయత్నాలు మరిన్ని ఫలితాలను ఇస్తాయని రాజకీయపార్టీలు భావిస్తున్నాయి. బస్తీలు, హౌటళ్లు, ఇతర ప్రాంతాల్లో మకాం వేసిన ఇతర నియోజకవర్గాల కార్యకర్తల్ని ఖాళీ చేయించే పనిలో పోలీసులు బిజీగా ఉన్నారు. ఎన్నికల సిబ్బంది ఆదివారం మధ్యాహ్నం నుంచి ఫెలిసిటేషన్ సెంటర్లకు తరలివెళ్లాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ఫలానా నియోజకవర్గంలో మీరు ఎన్నికల విధులకు హాజరుకావాలని మాత్రమే ఆదేశాలు ఇచ్చిన ఎన్నికల సంఘం, ఆదివారం వారికి ఏ బూత్‌లో విధులు కేటాయించిందీ వెల్లడిస్తుంది. కేవలం 24 గంటల ముందు మాత్రమే ఎన్నికల సిబ్బందికి తాము విధులు నిర్వహించాల్సిన బూత్ నెంబర్‌ను వెల్లడిస్తారు. ఫెలిసిటేషన్ సెంటర్ల నుంచి ఎన్నికల సామాగ్రి తీసుకొని, వారిని ఆర్టీసీ బస్సుల్లో ఆయా బూత్‌లకు తీసుకెళ్తారు. ఆదివారం రాత్రి ఎన్నికల సిబ్బంది అక్కడే ఉండాలి. సోమవారం ఉదయం 6 గంటలకు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. ఉదయం 7 గంటల నుంచి ఓటర్లను అనుమతిస్తారు. సహజంగా ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. వేసవికాలం కావడంతో ఓటర్ల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ సమయాన్ని పొడిగించారు. అయితే సమస్యాత్మక ప్రాంతాల్లో మాత్రం సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. ప్రతి పోలింగ్ బూత్‌లోనూ ఈవీఎమ్‌ల నిర్వహణ, మరమ్మత్తుల కోసం ఈసీఐఎల్‌కు చెందిన ఇంజినీర్లను ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచింది. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి రాష్ట్రంలో 144వ సెక్షన్ అమల్లోకి వచ్చింది. సోమవారం జరిగే పోలింగ్ బూత్‌ల వద్ద



తప్ప, మరెక్కడా ప్రజలు గుమికూడరాదని ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో రహస్య బ్యాలెట్‌తో జరుగుతున్న ఎన్నికల్లో ఓటరు నాడి మాత్రం ఎవరికీ అంతుపట్టకుండా ఉండటం విశేషం! ఎగ్జిట్‌పోల్ అంచనాలను కూడా ఒక్కో సంస్థ ఒక్కో రకంగా నిర్వహిస్తుండటం గమనార్హం. అయితే దీనివల్ల మెజారిటీ ప్రజల అభిప్రాయం పాక్షికంగా వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే దేశంలో మరో మూడు దశల ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఎగ్జిట్‌పోల్స్‌పై ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఈనెల 13న పోలింగ్ జరిగితే, ఫలితాల కోసం జూన్ 4వ తేదీ వరకు వేచిచూడాల్సిందే!

## ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్



ప్రజా గొంతుక ప్రతి నిధి నక్కల లింగారెడ్డి

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం, రంగుండ్ల గ్రామ వాస్తవ్యులు అయినటువంటి రాయంచు వెంకన్న కి పక్షవాతంతో బాధపడుతున్నాడని తెలుసుకుని వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాండురంగారెడ్డి గారితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,మాజీ యంపిపి,తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,ఇస్రం లింగస్వామి,గజ్జల శివానంద రెడ్డి,పాలోజు రమేష్ చారి,గజ్జల నాగార్జున రెడ్డి,గడ్డం సజ్జన్,రామకృష్ణారెడ్డి మరియు రంగుండ్ల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోజు నుండి 13 సాయంత్రం వరకు మద్యం దుకాణాలు బంద్

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పోలీస్ కమిషనర్, డి సి పి వెస్ట్ జోన్ , నర్సంపేట ఏ సి పి, ఆదేశాల మేరకు ఈ రోజు సాయంత్రం 6 గంటల నుంచి 13 వ తారీకు సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేయడమైనది ఎవరైనా పాటించకుండా అతిక్రమిస్తే చట్టపైన చర్యలు తప్పవు.

లోక్సభ ఎన్నికల్లో భాగంగా ఓటు వేయడానికి వచ్చిన వ్యక్తి మొబైల్ ఫోన్స్ గాని, టూవీలర్ , ఫోర్ వీలర ,వెహికల్స్ 200 మీటర్ల గీత దాటి లోపలికి రావడానికి వీలు లేదు

2) ఎన్నికలకు 48 గంటల ముందు నుండి అనగా ఈ రోజు సాయంత్రం 6 గంటల నుంచి ఎటువంటి ప్రచారాలు చేయకూడదు

3) మద్యం సేవించి పోలింగ్ స్టేషన్ దగ్గరికి వచ్చి న్యూసెన్స్ చేస్తే వారి పైన కేసులు నమోదు చేయబడును4) పోలింగ్ స్టేషన్ 200 మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్లలో ఇంటి వాళ్ళు తప్ప మిగతా ఎవరున్నా వారి పైన కేసులు నమోదు చేయబడును 11/5/2024 సాయంత్రం నుండి 144 సెక్షన్ అమలులో ఉండను

5) 48 గంటల ముందు అనగా ఈ రోజు సాయంత్రం 6 గంటల నుండి మైకులు ప్రచార రథాలు ప్రచారం చేయకూడదు అలా చేసిన యెడల వారి పైన కేసులు నమోదు చేయబడునుపైన చెప్పిన వాటిని ఎవరు అతిక్రమించిన వారిపైన కేసులు నమోదు చేస్తామని ఎస్సై మహేందర్ తెలిపారు

## విద్యార్థినికి ఆర్థిక సాయం చేసిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి







ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ /నల్గొండ జిల్లా /నాగార్జునసాగర్ నియోజకవర్గం /హాలియా మున్సిపాలిటీ

నల్గొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ హాలియ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న రమ్యశ్రీ కి 10/10 మార్కులు సాధించిన సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, అనుముల మండలం, అనుముల గ్రామస్తురాలు రమ్యశ్రీ తండ్రి సైదులు బాసర ఐఐటీ లో సీటు సాధించిన సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శాలువాతో రమ్యశ్రీ ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఆమె కోరిక ఐపిఎస్ కావాలని బుసిరెడ్డి పాండురంగారెడ్డితో చెప్పడం విశేషం.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, ఇస్రం లింగస్వామి, గజ్జల శివానంద రెడ్డి, పాలోజు రమేష్ చారి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు...

## క్వారీలో ఇంటర్ విద్యార్థి గల్లంతు

### - 6:00 గడుస్తున్న లభించని నితిన్ ఆచూకీ





**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:** కేశంపేట మండలం పుట్టోని కూడా గ్రామ శివారు క్వారీలో ఈతకు వెళ్లి గల్లంతైన కంకర్రాల తండాకు చెందిన ఇంటర్ విద్యార్థి నితిన్ ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. ఉదయం 11 గంటలకు ఈతకు వెళ్లి క్వారీ లో మునిగిపోయిన నితిన్ సాయంత్రం ఏడు గంటలు కావస్తున్న ఆచూకీ తెలియ రాలేదు. గ్రామానికి చెందిన కొందరు యువకులు క్వారీలో గాలిస్తున్నా, నీరు అధికంగా ఉండడంతో నితిన్ ఆచూకీ లభ్యం కావడం లేదని వారు తెలిపారు. ప్రభుత్వ అధికారులు స్పందించి క్వారీలో నుంచి నీటిని తరలిస్తేనే నితిన్ ఆచూకీ లభ్యం కావచ్చు అని చెబుతున్నారు. గ్రామస్తుల రోదనతో క్వారీ పరిసరాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఆటో సమస్యలపై స్పందించిన మంత్రి దుద్దిళ్ళ



ప్రజా గొంతుక న్యూస్/మంథని/ మే 11

మంథని రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిల శ్రీధర్ బాబును మంథని తన స్వగృహంలో కలిసిన రాష్ట్ర ఆటో యూనియన్ ల జె ఏ సి,ఆటో సమస్యలపై వినతి పత్రం అందేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు.హర్షం వ్యక్తం చేసిన ఆటో యూనియన్ నాయకులు, మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో మీ సమస్యలను పరిష్కారమయ్యేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆటో జె ఏ సి రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి దార మధు, జిల్లా కన్వీనర్ కాశిపేట రాజయ్య, మున్సిపల్ కన్వీనర్ అంబాల శంకర్, అట్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ దినమున ఆయన స్వరము

## దేవునిపై ఆధారపడు వారు మాత్రమే నిరంతరం పరిశుద్ధాత్మను కోరుకొనెదరు

ప్రజా గొంతుక ప్రతి నిధి నక్కల లింగారెడ్డి



పరిశుద్ధాత్మపై సంపూర్ణముగా ఆధారపడుటకు బదులుగా ఈ రోజులలో పెరిగిపోతున్న సాంకేతిక అభివృద్ధితో, సాంకేతిక పరికరాలు మరియు ఆధునికమైన ధ్వని కాంతి యంత్రములపై ఆధారపడుట ఎంతో తేలికగా సాధ్యపడును (అ.పో.కా 1:8). సువార్తను అందరికీ వ్యాప్తి చేయుటకు ఎక్కడ అయితే నూతన సాంకేతికతను వాడుట అవసరమ్మై అక్కడ మనము తప్పక ఉపయోగించవలెను.

ఏది ఏమైనప్పటికీ మనకు తెలియకుండానే కొంచెము కొంచెముగా పరిశుద్ధాత్మను వదిలివేసి ఈ సాంకేతిక పరికరాలపై ఆధారపడుట సాధ్యమగును. కాబట్టి మనము ఈ విషయములలో బహు జాగ్రత్త కలిగి ఉండవలెను.మనము వేటి పై ఆధారపడుచున్నామ్మై? మన యదార్థస్థితిని మనము తేలికగా కనుగొనవచ్చు. మనము నిజముగా పరిశుద్ధాత్మపై ఆధారపడి నట్లయితే, దేవుని వద్దకు వచ్చి నీవు లేకుండా నేను ఏమి చేయలేను అని తరచుగా ప్రార్థనలో తెలియ జేసెదము మనము ఆ విధముగా చేస్తున్నామా? మా మనసాక్షిని వెలిగించు అనే ఆచారముగా మనం రోజూ చేసే ప్రార్థన గురించి ఇక్కడ చెప్పుటలే దు. కానీ మమ్ము ను మేము సంపూర్ణముగా దేవునికి సమర్పించుకుని ఆయన ప్రసన్నతను వెతికే ప్రార్థనను ఇక్కడ తెలియ జేయుచున్నాను.

అవసరమైతే మనము తప్పక ఉపవాసముండి పరిశుద్ధాత్మ మాలో ఉండి మమ్మును పిలిచిన పిలుపుకు తగిన పరిచర్య చేయుటకు కావలసిన శక్తిని పొందాము అనే నిశ్చయత వచ్చువరకు ఆయన సన్నిధి వెనకవలెను. కాబట్టి మనము కోరుకునే ఇటువంటి కార్యం ఆయన శక్తి యొక్క సంపూర్ణ అనుభవమును ఒక రోజులో మనము పొందుకొనునది కాదు. అవును ప్రతి రోజూ ఆవిధముగా మనము తప్పక వెదకాలి.

మనము ధనముపై ఆధారపడుచున్నామా? లేక పరిశుద్ధాత్మ యొక్క అభిషేకముపై ఆధారపడుచు న్నామా? ఒక ప్రశ్నను నీకు నీవే అడుగుకొని పరీక్షించు కొనవచ్చు. ఎవరైతే నీకు ఆర్థికముగా సహాయము చేయుచున్నారో అకస్మాత్తుగా సహాయము ఆగిపోయినట్లయితే ఎటువంటి దురవస్థను అనుభవించుదువో అటువంటి దురవస్థను దేవుడు నీకు ఇచ్చిన అభిషేకము నీనుండి తీసివేసినప్పుడు నీవు అనుభవిస్తున్నావా? అటువంటి వేదనను కలిగిన వారు మాత్రమే ప్రతి దినము పరిశుద్ధాత్మచే నింపబడుటకు జాగ్రత్త కలిగి ఉందురు.

ప్రార్థన:మా పరలోకపు తండ్రీ, కనిపించే వస్తు సంపదలపై మా మనసులు ఆధార పడకుండా మరియు మీపై మీ పరిశుద్ధాత్మపై నిరంతరము ఆధారపడి జీవించేవిధంగా దయచేసి మాయందు కృప చూపుము. ప్రభువైన యేసుక్రీస్తు నామములో ప్రార్థిస్తున్నాము తండ్రీ. ఆమేన్. రచయిత జాక్ పూనెన్

# మూగజీవాలకు శాపంగా మారిన డంపింగ్ యార్డ్

### అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు రూపం ఊరికి 100 మీటర్ల దూరంలో నిర్మాణం

ప్రజా గొంతుక) న్యూస్/ గంగారం



గంగారం మండలం కోమట్లగూడెం గ్రామపంచాయతీ పెద్దఎల్లాపురం గ్రామ సమీపంలో నిర్మించిన డంపింగ్ యార్డ్ ఊరికి 100 మీటర్ల దూరంలో డంపింగ్ నిర్మించడం ద్వారా చుట్టుపక్కల గ్రామాల నుండి తీసుకొచ్చే వ్యర్థాలను తీసుకొచ్చి డంపింగ్ యార్డులో వేయడం ద్వారా గ్రామంలోని పశువులకు ఇక్కడ వేసి వ్యర్థాలు తినడం వలన నిత్యం గ్రామంలోని పశు వులు రోగాల బారిన పడక తప్పట్లేదు అదే గ్రామానికి చెందిన రాసాల సోమయ్య అనే రైతు 50 వేల విలువ గల ఆవును కోల్పోవడం జరిగింది దీనికి కారణం డంపింగ్ యార్డ్ లో ఫంక్షన్లలో వేస్టేజీగా పడేసిన బగార రైసు గా గ్రామస్తులు తెలిపారు దీనికి గల కారణం సంబంధిత గ్రామపంచాయతీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు డంపింగ్ యార్డ్ నిర్మాణ సమయంలో పలుమార్లు చెప్పినప్పటికీ పెడచెవున పెట్టి తమ ఇష్టానుసారంగా నిర్మించడమే కారణం నిత్యం అక్కడ పడేసే వ్యర్థాలతో గ్రామంలో దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పలుమార్లు చెప్పినప్పటికీ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు ఇప్పటికైనా డంపింగ్ యార్డ్ చుట్టూ ముళ్లకంచ నిర్మించి ఇకమీదట తీసుకొచ్చే వ్యర్థాలను గ్రామానికి దూరంగా పడివేయాలని లేనియెడల గ్రామంలో నుండి చెత్తను తరలించకుండా గ్రామస్తులు అడ్డుకుంటామని తెలిపారు.

# ప్రసవానికని వెళితే

# అర్ధరాత్రి గర్భిణిని మెడబట్టి గెంటేసిన నిర్వాహకులు

**– గతి లేని పరిస్థితిలో మరో ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసవం.**

**– జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి నిర్వాకం.**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-

జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి డబ్బులకు కక్కుర్తి పడి బిడ్డ మెడకు పేగు చుట్టుకుందంటూ కుటుంబ సభ్యులను ఆందోళన గురిచేసి అడ్డగోలుగా డబ్బులు దోచుకోవాలని పతకం రచించారు. బాధితుల వద్ద ప్రస్తుతానికి తక్కువ డబ్బులు ఉండడంతో ప్రసాదం డబ్బులు చెల్లిస్తామని వేడుకొన్న నిర్వాహకులు కనికరించలేదు. మొత్తం డబ్బులు కడితేనే వైద్యం ప్రారంభిస్తామని తెగేసి చెప్పారు. డబ్బులు తక్కువగా ఉంటే ఇక్కడికి రావద్దు అంటూ దురుసుగా ప్రవర్తిస్తూ అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలంటూ నిర్వాహకులు ప్రసవ వేదనతో బాధపడుతున్న కనికరించలేదు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రిలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయిబాబా టెంపుల్ కాలనీకి చెందిన తేజస్విని తొలి కానుపు అదే ఆసుపత్రిలో సిజేరియన్ ద్వారా ప్రసవం జరిగింది. రెండో కాన్పు కోసం అదే ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నారు. గత మూడు రోజుల క్రితం పురిటినొప్పులతో బాధపడుతూ ఆసుపత్రికి చేరారు. పరీక్షించిన వైద్యులు మెడకు పేగు చుట్టుకుందని కుటుంబ సభ్యులను ఆందోళన గురి చేశారు. 45వేలు వెంటనే కడితే వైద్యం ప్రారంభిస్తామని నిర్వాహకులు చెప్పడంతో ప్రస్తుతం పదివేలు ఉన్నాయని మొదట వైద్యం చేయాలని బాధితులు కోరారు. డబ్బులు లేనప్పుడు మా ఆసుపత్రికి రావద్దంటూ సమయం 12 గంటలవుతున్నా పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణిని కనికరించకుండా బయటికి వెళ్లిపోవాలని గద్దించారు. జిల్లా కేంద్రంలోని క్రిమినల్ కేసులో ఉన్న వ్యక్తి నకిలీ రిపోర్టర్ అవతారంలో




బాధితులను బెదిరింపులకు దిగి బయటికి నెట్టేసారు. తీవ్ర పురిటి నొప్పులతో బాధపడుతూ దగ్గర్లోని మరో ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకొన్నారు. ఇలాంటి ఘటనలు ఇదే ఆస్పత్రిలో తరచూ జరుగుతూనే ఉన్నాయని నకిలీ రిపోర్టర్ అవతారంలో ఉన్న వ్యక్తి చేత సదురు బాధితులను బెదిరిచి వాళ్ల నోళ్లు ముయిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆస్పత్రిని నిర్వాహకులను చటపరంగా శిక్షించాలని బాధితులు కోరుతున్నారు.

## పార్ధివ దేహానికి నివాళులు అర్పించిన నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్/ నల్లగొండ

జిల్లా/నాగార్జున సాగర్ నియోజక వర్గం/ నందికొండ/ మున్సిపాలిటీ /

నల్గొండ జిల్లానాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీ

పైలాన్ కాలనీ లోని 8వ వార్డు మహిళ అనారోగ్య సమస్యతో మరణించిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి, పార్ధివ దేహానానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం10000 ఇవ్వడం జరిగింది నందికొండ మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ 10వ వార్డు కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు పాల్గొనడం జరిగింది

## పార్ధివ దేహానికి నివాళులు ఆర్పించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా /నాగార్జున సాగర్ నియోజక వర్గం / త్రిపురారం మండలం

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం త్రిపురారం మండలం చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన గంగుల చంద్రయ్య యాదవ్ గుండెపోటు తో ఆకస్మికంగా మరణించారు అట్టి విషయాన్ని తెలుసుకొని వారికి పార్ధివ దేహానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ వారితో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మైలారుశెట్టి సైదయ్య మాజీ సర్పంచ్ పోకల వెంకటేశ్వర్లు, సింగల్ విండో డైరెక్టర్ నూనె చెన్నాలు, అల్వాలపాడు మాజీ సర్పంచ్ చెవుల రామయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు నూనె చినవీరయ్య వీరభద్రయ్య,కుంటిగొర్ల రాజు, గంగుల సాయి, గంగుల అభినయ్, అల్వాల ఎంపీటీసీ కాంటెస్టెడ్ సైదా నాయక్, గుడిపాటి పెద్ద వెంకన్న, రాంబాబు,రావుల కోటి, వల్లందాసు సైదులు గౌడ్, మన్నెం కోటి, రావుల రాంబాబు, శేఖర్ గౌడ్,కృష్ణయ్య,లచ్చయ్య గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు సేవచేయడం కోసం పార్టీ మారాను. కాపుల నాగరాజు

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నమ్ముకున్నవారికి న్యాయం చేస్తాను.

గిరిజన నాయకుడు కాపుల.

నన్ను నమ్ముకున్నవారికి సేవచేయాలంటే అధికారపార్టీ అండదండలు అవసరం అందుకే పార్టీ మారాను అన్నారు.గిరిజన నాయకుడు కాపుల నాగరాజు. శుక్రవారం సాయంత్రం స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పది సంవత్సరాలనుండి బిఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీ అభివృద్ధికి కృషిచేశానన్నారు.మధ్యలో వచ్చినవారికి బిఆర్ఎస్ లో ప్రాధాన్యతనిస్తున్నారని నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు నియోజకవర్గం అభివృద్ధికోసమే పార్టీ మారారని ఆయనతో కలిసి ప్రజలకు సేవచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని గిరిజన నాయకుడు కాపుల నాగరాజు అన్నారు.ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో గందరగోళ పరిస్థితి ఉందని మరికొందరు మండలంలోని సీనియర్ నాయకులు పార్టీ మారే అవకాశం ఉందని కాపుల జోష్యం చెప్పారు.మన ఎమ్మెల్యే వెంకట్రావు నాయకత్వంలో ప్రజలకు సేవచేస్తానని




మన ప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానని కాపుల నాగరాజు స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో చెప్పారు.

## పోలింగ్ రోజు మే -13న వేతనంతో కూడిన సెలవు...



**– రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

మే 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు

మే 13న సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, వాణిజ్య సంస్థలు, దుకాణం, వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని, ఈ సందర్భంగా అందరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## మహిళలు ఆర్థిక అక్షరాస్యత,మహిళా చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలి ...




**– కోఆర్డినేటర్ దయా అరుణ**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

అంతర్గాం మండలం పెద్దంపేట్ లోని స్పందన గ్రామైఖ్య సంఘం సభ్యులకు జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ ఆధ్వర్యంలో శనివారం ఓటు హక్కు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు

మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ, ఓటు యొక్క ప్రాముఖ్యత, మహిళ హక్కులు,చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని,

లింగవివక్షత లేకుండా మహిళా సాధికారిత దిశగా ముందుకు సాగాలని, బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం, పరిసరాల పరిశుభ్రత, బాల్య వివాహాలను అరికట్టాలని, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, గృహ హింస, పనిచేసే చోట లైంగిక వేధింపులు జరిగినప్పుడు సంప్రదించవలసిన హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, అంగన్వాడీ సేవలు, షి టీంల పనితీరును వివరించారు అదేవిధంగా మహిళలకు లబ్ధి చేకూరే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ, బీమా పథకాల గురించి, వాటి అవసరాలను తెలియజేశారు

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.రమ్య, వి.ఏ.ఓ. భాగ్యలక్ష్మి, వి.ఒ-ఒ.బి లు బి.మిన్ని, సీహెచ్.స్వప్న, బి.సుజాత, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మండలం లో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు సన్మానం





ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గురుదేవ్ విద్యాలయం నందు పదవ తరగతిలో మండల స్థాయిలో ప్రథమ , ద్వితీయ,తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించాము.ఈ కార్యక్రమానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు హాజరయినారు. ఈ కార్యక్రమంలో చర్ల మండలంలోనే 10/10 జి.పి.ఏ తో మండలం టాపర్ గా నిలిచిన జి.మహేశ్వరి, 9.8 జి.పి.ఏ తో మండలంలో ద్వితీయ స్థానం సాధించిన సిహెచ్.జ్ఞానసాయి తేజ మరియు 9.7 జి.పి.ఏ తో మండలంలో తృతీయ స్థానం సాధించిన బి. జాహ్నవి లను జ్ఞాపికతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లల విజయం పట్ల ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హెచ్.జి.వి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు శుభాభినందనలతో పాటు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ %-% కో %-% ఆర్డినేటర్స్ ఎం.వి.సుబ్రహమణ్యం మరియు జి. శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు కోట్ల 12 లక్షలకు పైగా నగదు జప్తు, రెండు కోట్ల 5 లక్షలకు పైగా విడుదల...

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు 2 కోట్ల 12 లక్షల 23 వేల 742 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ 2 కోట్ల 5 లక్షల 72 వేల 242 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు

మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 13 లక్షల 80 వేల 460 రూపాయలు,చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 96 వేల 750 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 61 లక్షల 77 వేల 722 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 19 లక్షల 5 వేల 20 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు

రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 33 లక్షల 44 వేల 790 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 32 లక్షల 14 వేల 790 రూపాయలు, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 45 లక్షల 61 వేల 690 రూపాయలు జప్తు చేయగా ఆధారాలను పరిశీలించి 43 లక్షల 1 వేయి 690 రూపాయలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 57 వేల 310 రూపాయలు జప్తు చేయగా ఆధారాలు పరిశీలించి 22 లక్షల 95 వేల 810 రూపాయలు నగదును విడుదల చేశామని అన్నారు

సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 6 లక్షల 51 వేల 500 రూపాయలు విడుదల చేయలేదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన కరుణాకర్ రావు ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపాడు



గుర్రంపోడ్ మండలం నడికూడ గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాల వలన కుటుంబాల కు బొల్లారం గ్రామ వాస్తవ్యులు, వికేఆర్ కన్స్ట్రక్షన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్ణాకర్ రావు కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి పదివేల చొప్పునఆర్థిక సహాయం అందచేసి మీ కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యాదగిరి గౌడ్ నడికూడ ఎంపీటీసీ కలకొండ అనిత-కళ్యాణ్, జానయ్య నడికూడ,బొల్లారం గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కు సర్వం సిద్ధం...

## రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నాల్గవ విడతలో పెద్దపల్లి లోక్ సభ స్థానానికి పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి మే 13న పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, మంథని, మంచిర్యాల , బెల్లంపల్లి, చెన్నూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నదని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో మొత్తం 15 లక్షల 96 వేల 430 మంది ఓటర్లు, 1462 మంది సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు పెద్దపల్లి జిల్లా పరిధిలో అత్యవసర సర్వీసుల కింద 1557 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఓటర్లందరికి ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని అన్నారు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 139 లోకేషన్ లలో 221 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను, 38 వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, ఇక్కడ ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 497 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్,131 పోలింగ్ కేంద్రాలలో సిసి కేమేరాలు ఏర్పాటు చేశామని అన్నారు మే 13న జరుగనున్న పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరైన మన్నెం రంజిత్ యాదవ్



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్/ నల్లగొండ జిల్లా/ నాగార్జున సాగర్ నియోజక వర్గం/ తుమ్మడం /

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం కోటమైసమ్మ తల్లి గుడి దగ్గర శ్రీకళ ఫంక్షన్ హాల్ లో నిడమనూరు మండలం ముకుందాపురం గ్రామ మాజీ వార్డ్ మెంబర్ ఆవుల కృష్ణ - హరిత కుతూరు శివాని, కుమారులు నవీన్, అఖిల్, ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరయ్యి చిన్నారులను ఆశీర్వదించిన

బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ వారితోపాటు బిజెపి నాయకులు కుంటిగొర్ల రాజశేఖర్, ఆవుల బిక్షం, హుసేన్, ముద్ద నవీన్,వంగల ధనుష్, గణేష్, ఆవుల కోటేష్ , వినోద్ నాయక్, పరమేష్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది ..

## 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డుల ద్వారా ఓటు వేయవచ్చు...

-రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజా గొంతుక పెద్దపెల్లి :



ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమీషన్ కల్పించిందని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు

ఎపిక్ కార్డు లేని వాళ్లు ఆధార్ కార్డు, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎ. జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పి.ఆర్. కింద ఆర్.జి.ఐ. జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పి.ఎస్. యు.లు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యు.డి ఐ.డి.) లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు

అర్హులైన ఓటర్ లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు మే 13న సమయం కేటాయించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## బాదిత కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు అందజేత



ప్రజా గొంతుక న్యూస్ : శాయంపేట 11/05/24

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన దాసరి మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ఈ నేపథ్యంలో శనివారం పరకాల 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం 50 కిలోల బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం వీరయ్య మొగిలి రవి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లోకి చేరిక

ప్రజా గొంతుక న్యూస్ : శాయంపేట 11/05/24



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమౌళి వరంగల్ రూరల్ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# లోక్ సభ ఎన్నికలకు కట్టుదిడ్డమైన భద్రత





శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి

1233 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు.

క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నజర్

జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి,

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా ప్రతినిధి.....

అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే లోక్ సభ ఎన్నికలకు కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి,పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా పోలిస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని జిల్లా ఎస్పి తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణంకల్పిస్తున్నాం.శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 1233 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది ,ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికరితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, రూట్ మొబైల్స్, 61 క్విక్ రియాక్షన్ టీమ్స్ స్ట్రయికింగ్ ఫోర్స్ టీమ్స్ 15, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ 04 , కేంద్ర బలగాలు, కర్ణాటక హొమ్ గార్డ్స్ -300 మంది, అంతే కాకుండా పోలింగ్ స్టేషన్లో వాలంటీర్స్కూడాఉపయోగిస్తామని అన్నారు.జిల్లా లోని పోలింగ్ కేంద్రాల వివరాలు జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషను లు 556, సాధారణ పోలింగ్ స్టేషన్లు 453, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 103.స్వాధీన పరుచుకున్న వివరాలు ఇప్పటివరకు స్వాధీనపరచుకున్న నగదు 1,40,78,000 /- రూపాయలు.

లిక్కర్ లీటర్ల లో 2523 సుమారుగా అంచనా విలువ 12,31000 /-రూపాయలు

సీజ్ చేసినా నగదు, లిక్కర్, విలువ మొత్తం విలువ 1,53,09000 రూపాయలు


జిల్లాలో ఇప్పటివరకు బైండోవర్ చేయబడిన వ్యక్తులు 2602 గతంలో ఎలక్ట్రోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను మరియు అందులో సహకరించిన వ్యక్తులను బైండోవర్ చేయడమైనదని, రౌడీ షీట్ కలిగిన వారిని కూడా ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగింది.

19 లు ఎగ్జిక్యూట్ చేయడం జరిగింది అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనాలపై కఠినంగాఉన్నామన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు జిలాల్లో ఎన్నికల నియామావళి ఉల్లంఘన కేసులు 02 నమోదు కావడం జరుగుతుందన్నారు.

లైసెన్సుడు ఆయుధముల డిపాజిట్: ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసారంగా 184 లైసెన్సు కలిగిన ఆయుధములు అన్నియు డిపాజిట్ చేయడం జరిగింది. అండర్ సెక్షన్ 144 సి ఆర్ పి ఎస్ అనుసరించి నిషేధాజ్ఞలు జారీ చేయడం జరిగింది. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన వారు స్థానికంగా ఎవరు ఉందరాదని, లాడ్జీలు, గెస్ట్హౌస్లు, హొటళ్ళలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు, రాజకీయ పార్టీల వారు ఉండకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కునువినియోగించుకోవాలని ఎస్పి కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# రజక విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి






-ఉపాధ్యాయులు చాగంటి స్వామి

ప్రజా గొంతుక న్యూస్ : శాయంపేట 11/05/24

హనుమకొండ జిల్లా మండలంలో 2023, 2024 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 9.0 కంటే ఎక్కువ జీపీఏ సాధించిన రజక విద్యార్థులకు ఈనెల 26వ తేదీన ప్రతిభ పురస్కారాలు అందజేయనున్నట్లు జిల్లా అధ్యక్షులు మునుకుంట్ల పెద్ద రాములు, సంఘం సభ్యులు మేచ రాజు పల్లి ఉపాధ్యాయులు శా గంటి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. రజక విద్యార్థు లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన విద్యార్థుల మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, కలర్ ఫోటో, హాల్ టికెట్, పూర్తి బయోడేటా ను 830 94 509 50, 944 1454 284, 944 14 54352 నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించాలని కోరారు. పేద విద్యార్థులను ప్రోత్సహించడమేనని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి...

- రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది 3వ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ఆన్ లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,జిల్లాలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 840 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మూడవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు జిల్లాలోని రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ లో 260 పోలింగ్ కేంద్రాలకు 306 పోలింగ్ బృందాలు, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ లో 290 పోలింగ్ కేంద్రాలకు 339 పోలింగ్ బృందాలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 342 పోలింగ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని, 3వ దశ ర్యాండమైజేషన్ లో పోలింగ్ కేంద్రాల వారిగా పోలింగ్ బృందాలను ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 మహిళా పోలింగ్ కేంద్రాలు, ఒక యూత్ పోలింగ్ కేంద్రాలు, ఒక దివ్యాంగుల పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరిగిందని అన్నారు రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఒక సమస్యాత్మక లోకేషన్ కు ఇద్దరు మైక్రో అబ్జర్వర్లను, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 47 సమస్యాత్మక లోకేషన్ లకు 57 మంది మైక్రో అబ్జర్వర్లను, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 16 సమస్యాత్మక లోకేషన్ లకు 20 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించామని అన్నారు అనంతరం పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్కు జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, మంచిర్యాల, చెన్నూరు బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ బి. సంతోష్ పోలింగ్ బృందాలను, మైక్రో అబ్జర్వర్లను ఆన్లైన్లో ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రావిష్ గుప్త ఆధ్వర్యంలో కేటాయించారు ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, డి.ఈ.ఓ. మాధవి, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, డి.టి. ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, ఎన్.ఐ.సి. సిబ్బంది అజీమ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణమహోత్సవానికి హాజరైన మన్నెం రంజిత్ యాదవ్



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్/ నల్లగొండ జిల్లా/ నాగార్జున సాగర్ నియోజక వర్గం/
తుమ్మడం / నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం కోటమైసమ్మ తల్లి గుడి దగ్గర శ్రీకళ ఫంక్షన్ హాల్ లో నిడమనూరు మండలం ముకుందాపురం గ్రామ మాజీ వార్డ్ మెంబర్ ఆవుల కృష్ణ - హరిత కుతూరు శివాని, కుమారులు నవీన్, అఖిల్, ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరయ్యి చిన్నారులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ వారితోపాటు బిజెపి నాయకులు కుంటిగొర్ల రాజశేఖర్, ఆవుల బిక్షం, హుసేన్, ముద్ద నవీన్,వంగల ధనుష్, గణేష్, ఆవుల కోటేష్ , వినోద్ నాయక్, పరమేష్ మరియు పాల్గొనడం జరిగింది ..

## స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ఎన్నిక .




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో గత నెలలో స్వేచ్ఛ క్లబ్ ప్రారంభోత్సవం జరిగింది. స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ ఎదుగుదల కోసం అందరూ కమిటీ సభ్యులుగా ఉంటూ వారి విధులను నిర్వర్తించారు. ఇప్పటివరకు కమిటీ వేయని కారణంగా, సభ్యులు చేసిన పనులు బట్టి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా వలబోజు సుదర్శన చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాజ్యాంగం మనకు ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేయకుండా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారులకు అందజెసేలా ఉండాలని కమిటీ సభ్యులకి వివరించారు.కమిటీ కోసమే కమిటీ ఎన్నిక తప్ప స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులు, అందరూ సమానమే అని ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలే కాకుండా స్వేచ్ఛ పేరుతో అనేక స్వేచ్ఛ కార్యక్రమాలు చెయాలని సభ్యులను కొరారు. ఉపాధ్యక్షులుగా సామల ప్రవీణ్ , ప్రదాన కార్యదర్శిగా జంగాల సత్యనారాయణ, కోశాధికారి

చల్లగుండ్ల సతీష్, సహాయ కార్యదర్శి తోటపల్లి రమణ , తడికల నాని, కార్యవర్గ సభ్యులు గజ్జి అశోక్, శిరిపురపు నాగేశ్వరరావుని ఎన్నుకున్నారు.

## కీచులాట పల్లె మాజీ సర్పంచ్ కి పరామర్శ...



- మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ శనివారం జూలపల్లి మండలంలోని కీచులాటల్లి గ్రామానికి చెందిన కొత్త రవీందర్ అనారోగ్య కారణాల చేత హాస్పిటల్ లో అడ్మిట్ ఉండి అక్కడి నుండి ఇంటికి రాగా విషయం తెలుసుకున్న రఘువీర్ సింగ్ వారి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలను తెలుసుకొని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు కంది చుక్కరెడ్డి, వైస్ ఎంపీపీ మొగురం రమేష్, కూసుకుంట్ల రాంగోపాల్ రెడ్డి, తమ్మడవేని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామ సమస్యలు పరిష్కరించండి

## - ఎన్నికలను బహిష్కరిస్తామంటున్న అచ్యుతపురం గ్రామస్తులు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండల పరిషత్, మండల రెవెన్యూ కార్యాలయాలకు, పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలోనే ఉన్న అచ్యుతాపురం పంచాయతీ పరిధిలో సుదీర్ఘకాలంగా ఉన్న లక్ష్మీనగరం నుండి అచ్యుతాపురం ప్రధాన రహదారి సమస్యను పరిష్కరించమని గ్రామస్తులు, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులంతా ఏకమై ఈనెల 13వ తారీఖున జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించడానికి నిర్ణయించుకున్నారు. అంతేకాకుండా గ్రామ శివారులో ఉన్న చెరువులోకి, కె. రేగుబల్లి ఆశ్రమ పాఠశాల నుంచి వచ్చే మురుగునీరు చేరడం వల్ల గ్రామంలోని ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలోని అంగన్వాడి భవనం నిర్మాణాన్ని అధికారులు పట్టించుకోవడంలేదని నిర్మాణం మధ్యలోనే నిలిపివేశారని, ఎన్నికల సమయంలో బూటకపు మాటలతో వచ్చి ప్రచారం చేసి ఎలక్షన్ అయిపోయిన తర్వాత ఈ సమస్యలను పట్టించుకునే



నాథుడే లేకుండా పోతున్నారని గ్రామస్తులు వాపోయారు. ఇవే కాకుండా గ్రామంలో ఉన్న అనేక సమస్యలను దృష్టిలో ఉంచుకొని గ్రామస్తులంతా ఏకతాటిపై వచ్చి, గ్రామ సమస్యలకు పరిష్కారం జరగాలంటే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయించుకున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన



- రవి కుమార్ ..

.ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.

గుర్రంపోడ్ మండలం నడికూడ గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాల వలన నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ లో చికిత్స పొందుతూ ఉయ్యాల కృష్ణయ్య మరణించటం తో సమాచారం తెలుసుకున్న గుర్రంపోడ్ జడ్పీటీసీ గాలి రవి కుమార్ ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం గ్రామ మాజీ సర్పంచ్ అయితరాజు జానయ్య ద్వారా ఆ డబ్బులు కృష్ణయ్య భార్య సైదమ్మ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో టంగుటూరి సాగర్, వెంకటయ్య, సైదులు, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటుతో దేశ భవిష్యత్తును మార్చవచ్చు : మైనారిటీ రాష్ట్ర నాయకుడు నజీరుద్దీన్

మే 11, న్యూస్ / కూకట్ పల్లి :



ఓటుఅనే ఆయుధంతో దేశ భవిష్యత్తును మార్చవచ్చని, ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కని ఓటు కలిగి అన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ, నిరుద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు నజీరుద్దీన్ (నజీర్) అన్నారు. శనివారం ఆల్విన్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ నెల 13వ తేది సోమవారం రోజున తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో జరిగే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలన్నారు. వరసగా వస్తున్న సెలవులను దృష్టిలో పెట్టుకొని విహారయాత్రలకు, ఇతర ప్రదేశాలకు వెళ్లరాదని, దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో మనం వేసే ఓటే కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాలతో పోల్చుకుంటే పట్టణ ప్రాంతాలలో చాలా తక్కువ ఓటింగ్ శాతం నమోదు అయ్యిందని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకున్న చైతన్యం పట్టణ, నగర ప్రాంత ఓటర్లకు లేకపోవడం బాధాకరమని ఈ ఎన్నికలలో అలా జరగకుండా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.



## స్వాతంత్ర్య భారతం

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

ఎందరో అమరవీరుల ....
త్యాగ ఫలితం నా దేశం...
ఎందరో మహనీయుల...
శ్రమ ఫలితం నాదేశం....
శాంతి,సహనానికి......
నిలయం నా దేశం.....
అహింసా మార్గానికి......
నిదర్శనం నాదేశం......
సత్యాగ్రహ ఆయుధంతో....
గెలిచింది నా దేశం.....
అమరవీరుల కలల.....
సామ్రాజ్యము నాదేశం....
తెల్ల దొరలను తరిమి.......
తరిమి వెల్లగొట్టింది నా
దేశం....
భరతమాత కీర్తిని వెలిగెత్తి...
ప్రపంచానికి చాటింది నా
దేశం...
ధైర్యానికి, త్యాగానికి
నిదర్శనం....
నా స్వతంత్ర భారత దేశం.....
సకల సంపదలకు నిలయం...
నా పవిత్ర భారతదేశం దేశం...
వేదాలకు పుట్టినిల్లు నా దేశం...
పంట పొలాలు,పాడి పంటలకు
అన్నపూర్ణ నాదేశం.....
ప్రేమ,ఆప్యాయతలకు....
నిలయం నా దేశం.....
భరతమాత బిడ్డల జన్మకు.....
మూలం నా భారతదేశం.....
సంస్కృతి, సాంప్రదాయాలకు...
జన్మభూమి నా పవిత్ర దేశం.....
ప్రపంచానికి విశ్వ గురువుగా...
దారి చూపింది నా దేశం..
బానిస సంకెళ్ళను విడగొట్టి....
భారతీయులకు స్వేచ్ఛ
వాయువును.....
అందించింది నా దేశం.....
సాంప్రదాయాలు
సంస్కారానికి....
పుట్టినిల్లు నా పవిత్ర దేశం...
భారతమాత కలలను....
సాకారం చేసింది నా దేశం...
ప్రతి భారతీయుడు
గుండెల్లో.....
వెలుగులు నింపింది నాదేశం...

# వివాహ దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు







ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గోపాల్ నగర్ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్ , పోశయ్య, గంగరబోయిన మహేందర్ ,చింతల కర్ణాకర్, నాగభూషణం ,జనార్ధన్, గంగరబోయిన ఐలయ్య ,క్రాంతి ఆధ్వర్యంలో , శాలువలతో సన్మానించి కేక్ కట్ చేపించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇలాంటి పెళ్లి రోజులు ఎన్నో జరుపుకోవాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓటే..నీ ఆయుధం!

నీ పచ్చి నెత్తురు మాంసం ముద్దచూస్తూ చూస్తూ వేయకు ఏదో ఓ గద్దకి. అది కేవలం కాగితం మీద గుర్తు కాదు, జీవితం కింద ఎర్తు'' అంటాడు అలిశెట్టి ప్రభాకర్. దేశ భవిత, మరో ఐదేండ్లు తీర్చిదిద్దుకోవటానికి జరుగుతున్న ఎన్నికలివి. ఇప్పటికి గత పదేండ్లుగా బీజేపీ నాయకత్వాన ఉన్న ఎన్డీయే పరిపాలన మనకు చాలా స్పష్టంగానే అనుభవంలోకి వచ్చింది. మనం ఓటు వేసే ముందు తప్పకుండా ఈ పదేండ్లనూ ఒకసారి మననం చేసుకోవాలి. భవిష్యత్తు ఎలా ఉండాలో నిర్ణయించుకోవాలి. చాలామంది ప్రజలు జరిగిపోయిన సంఘటనలను, ఇబ్బందులను, ప్రభుత్వం పెట్టిన బాధలను, పెంచిన ధరలను, విధ్వంసాలను, అమానవీయతలను మరచిపోతుంటారు. ఇక్కడే జాగ్రత్త వహించాలి. ఎన్నికల వేల మాటలకు తేనెపూస్తారు. అమాయకంగా లెక్కలేనన్ని వాగ్దానాల్నీ వెద జల్లుతారు. మేమలా అనలేదనీ, మమ్మల్ని నమ్మండనీ వేడుకుంటారు. ఘనమైన ప్రచార ఆర్భాటాలకూ పూనుకుంటారు. ఛానెళ్లు, మీడియా, పత్రికలు అన్నీ వాళ్లవైపే ఊదరకొడుతుంటాయి.అందుకనే, వాళ్ల మాటలు పక్కనపెట్టి గతంలో వాళ్లేమి చెప్పి వచ్చారో, ఏం చేశారో బేరీజు వేసుకోవాలి.
'ఒక్కరోజు భాగోతానికి మూతి మీసాలు కొరుక్కున్నట్టు' అని ఒక సామెత ఉంది. ఒక్కరోజు కోసం డబ్బులు పంచుతారు, మందుపోస్తారు, మాంసం తినిపిస్తారు. కానీ ఐదేండ్లు కాల్చుకు తింటారు. చేపకు ఎరవేసిన తీరే ఇది కూడా. అందుకే ఆలోచించి ఓటు వేయాలి. 'మట్టి బానలు కొనిన కొట్టి చూచెదము/ సరుకు కొన వీధెల్ల తిరిగి చూచెదము, పండు పండేనో లేదో పట్టి చూచెదము, ఓటిచ్చునప్పుడే ఉండాల బుద్ధి, ఎన్నుకొని తలబాదుకొని యేమి ఫలము' అని కాళోజీ హెచ్చరించాడు. ఎందుకంటే, మన రాజ్యాంగము, దాని విలువలయిన ప్రజాస్వామ్యము, సామ్యవాదము, లౌకిక, సమాఖ్య విధానాలకు, సౌభ్రాతృత్వానికి ప్రమాదం ఏర్పడి, హక్కులు, స్వేచ్ఛ, అడుగంటిపోయిన సందర్భంలో, ఇక్కడ తరాలుగా జీవిస్తున్న వారి పౌరసత్వమే ప్రశ్నార్థకంగా మారిన సందర్భంలో ఈ ఎన్నికలు మన ముందుకొచ్చాయి. ఎప్పుడూ లేని విధంగా మతపరమైన విభజన పెరిగింది. నేటి కేంద్ర పాలకుల ఆలోచనలకు ఆద్యుడు, సిద్ధాంతకర్త అయిన గోల్వాల్కర్, సావర్కర్‌లు, మన జాతీయ జెండాను ఎగుర వేయటాన్ని అంగీకరించలేదు. అంబేద్కర్ రాజ్యాంగాన్నీ ఒప్పుకోలేదు. మనుస్మృతి మా ఆచరణని బహి రంగంగానే చెప్పారు. ఇప్పుడు సనాతన ధర్మమైన కులవ్యవస్థనూ సమర్థిస్తున్నారు. దేశ ప్రజలందరూ సమానమన్న రాజ్యాంగ విలువను వీరు అంగీకరించరు. హిట్లరు మా ఆదర్శమంటారు. గాంధీని చంప టం న్యాయమంటారు. ముస్లింలు, క్రిస్టియన్లు చొరబాటుదారులని పేర్కొంటారు. బీఫ్ తింటే చంపు తారు. ఆడవాళ్లు మగవారు చెప్పినట్టు వినాలంటారు. పైకి ఒకటి చెబుతారు, లోన ఒకటి చేస్తారు. రామరాజ్యమని పైకి చెప్పి, మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన వాడి కొడుక్కి సీటిచ్చి గెలిపించమంటారు. ఇదెక్కడి నీతి, రీతి!
ఈ పదేండ్ల ప్రభుత్వం ప్రజలను ఎన్ని ఇక్కట్లకు గురిచేసిందో, ఏయే ఘనకార్యాలు చేసిందో, చూడాలి! మునుపెన్నడూ లేనంత పెట్రోలు ధర పెంచింది. గ్యాసు ధరపై ధర్నాలు చేసిన వీళ్లే విపరీతంగా పెంచారు. ప్రపంచ ఆకలిసూచీలో మన దేశం దిగజారి పోయింది. పేదరికమూ పెరిగింది. నిరుద్యోగం విపరీతంగా పెరిగింది. లాక్‌డౌన్ తర్వాత అనేక




పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయారు. లాక్‌డౌన్‌లో కార్మికులు నడుచుకుంటూ వాళ్ల ఊర్లకు పోతుంటే నిర్బంధించారు. వారి నుంచి చార్జీలు వసూలు చేశారు. రాజధానిలో రైతులు మద్దతు ధర ఇవ్వాలని ఏడాది పాటు నిరసన తెలిపితే దేశ ద్రోహులని కాల్పులు జరిపారు. కానీ ఆదానీ, అంబానీలకు రూ.లక్షలకోట్లు మాఫీ చేశారు. ప్రభుత్వ సంస్థల్ని కార్పోరేట్లకు అప్పనంగా అమ్మేసారు. కనీసం కరోనా వాక్సిన్ ఉచితంగా ఇస్తామనలేదు. పెద్దనోట్ల రద్దుతో జనాన్ని చంపారు. మహిళలపై అత్యాచారాలు పెరిగాయి. రక్షణ కరువైంది. మణిపూర్‌లో మత విద్వేషాల్ని తెగల తగువును రెచ్చగొట్టారు. మహిళల్ని నగంగా ఊరేగిస్తే, హత్యలు జరుగుతోంటే, కనీసం సందర్శించ తీరుబడి ప్రధానికి లేకపోయింది. వీటన్నింటినీ ప్రశ్నించిన ఉద్యమకారుల్ని, జర్నలిస్టుల్ని అక్రమ కేసులు పెట్టి నిర్బంధించారు. ప్రజా స్వామ్యం నుండి నిరంకుశత్వంలోకి దేశాన్ని తీసుకుపోతున్నారు. మీడియాను కొనేసారు, ఎంపీలను, ఎమ్మెల్యేలనూ కొని ప్రభుత్వాలను కూల్చారు. తమకు వంతపాడని వారిపైకి ఈడీ, సిబిఐ, ఐటి దాడులు చేయించి జైల్లో వేయిస్తున్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులనూ నిర్బంధించారు. ఎన్నికల బాండ్ల పేరిట వేల కోట్ల రూపా యలను చందాలుగా తీసుకుని అవినీతికి పాల్పడ్డారు. కోర్టు రద్దు చేసినా, మళ్లీ తెస్తామని చెబుతు న్నారు. విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్నారు. హిందువుల సంపదను ముస్లింలకు దోచిపెడతారని మత విద్వేషాన్ని రెచ్చగొడుతూ అబద్ధాలు ప్రచారం చేసినా ఎలక్షన్ కమీషన్ కలగజేసుకోలేక పోయింది. ముఖ్యంగా యువత ఎదురు చూస్తున్న ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసారు కదా! వీటిగురించి ఒక్కమాటా చెప్పరు.
ఇలా ఎన్నో వైఫల్యాలు మన కండ్లెదుటే కనపడుతున్నాయి. దేశ భవిష్యత్తు యువత చదివే విద్యనూ మతం ఆధారంగా మార్చేసారు. బాబాలకు, యోగులకు నీతి బాహ్యమైన వ్యాపారాలకు అను మతి ఇస్తున్నారు. గెలిస్తే రాజ్యాంగాన్నే మారుస్తామని ప్రకటించే వీరిపట్ల జాగ్రత్త వహించకపోతే నియంతృత్వ కత్తిని మనపై దింపుతారు. ఇక ఓటే మన ఆయుధం!